# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 98 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 31, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## పదేళ్ల పాలనలో చీకట్లు తొలగిపోయాయి

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో సిఎం రేవంత్



హైదరాబాద్,అక్టోబర్30(నమస్తే ఉదయం): దీపావళి పండుగను పురస్కరించకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేండ్ల విధ్వంసపు పాలనలోని చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలనలో తెలంగాణ వెలుగులు విరజిమ్ముతుందని ముఖ్యమంత్రి ధీమా వెలిబుచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపు కోవాలన్నారు. ఈ దీపాల కాంతులతో ప్రతి ఇంటింటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నా పెద్దలందరూ పండుగ జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఎక్స్ రే కులగణన

- కాంగ్రెస్ పార్టీనే రేవంత్ రెడ్డికి గుర్తింపు ఇచ్చింది
- రేవంత్ రెడ్డి చట్టాన్ని వ్యక్తిగత ఎజెండాతో పనిచేయడు
- మనం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం
- దేశానికి తెలంగాణ ఒక మోడల్ గా మారాలి
- తెలంగాణ నుంచే నరేంద్రమోదీపై యుద్ధం ప్రకటించాలి
- కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్
- గాంధీ భవన్‌లో కుల గణనపై అవగాహన సమావేశంలో ముఖ్యమంత్రి



హైదరాబాద్,అక్టోబర్ 30 (నమస్తే ఉదయం): తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారు. గాంధీ కుటుంబం ఒక మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టడం ఇక్కడున్న ప్రతీ ఒక్కరి బాధ్యత. రేవంత్ రెడ్డి రెడ్డినా, మహేష్ గౌడ్ గౌడా అనేది కాదు. మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే మిగతా.. 2లో

## శుభాకాంక్షలు

పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లకు శ్రేయోభిలాషులకు నమస్తే ఉదయం దీపావళి శుభాకాంక్షలు

- ఎం దామోదర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్



### సెలవు

దీపావళి పర్వదినం సందర్భంగా నేడు (గురువారం) మా పత్రిక కార్యాలయానికి సెలవు. కనుక శుక్రవారం సంచిక వెలువడదు.. పునర్దర్శనం శనివారం.

## తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు

### పాలకమండలిని ప్రకటించిన ప్రభుత్వం





అమరావతి, అక్టోబర్ 30(నమస్తే ఉదయం): తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు.

24 మంది సభ్యులతో తితిదే పాలకమండలి ఏర్పాటు కానుంది.

**తితిదే బోర్డు సభ్యులు వీరే..**

జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే)
వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మెల్యే)
ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే)
పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి)
జాస్తి పూర్ణ సాంబశివరావు
నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ)
శ్రీసదాశివరావు నన్నపనేని
కృష్ణమూర్తి ( తమిళనాడు)
కోటేశ్వరరావు
మల్లెల రాజశేఖర్ గౌడ్
జంగా కృష్ణమూర్తి
దర్శన్. ఆర్.ఎన్ (కర్ణాటక)
జస్టిస్ హెచ్ఎల్ దత్ (కర్ణాటక)
శాంతారామ్
పి.రామ్మూర్తి (తమిళనాడు)
జానకీ దేవి తమ్మిశెట్టి
బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ),
అనుగోలు రంగశ్రీ (తెలంగాణ)
బూరగాపు ఆనందసాయి (తెలంగాణ)
సుచిత్ర ఎల్ల (తెలంగాణ)
నరేశ్కుమార్ ( కర్ణాటక)
డా.అదిత్ దేశాయ్ (గుజరాత్)
సౌరభ్ హెచ్ బోరా (మహారాష్ట్ర)లు నియమితులయ్యారు.

## అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం



- 25లక్షల దీపాల వెలగింపుతో గిన్నిస్ రికార్డు
- అయోధ్య రామాలయ ప్రతిష్ఠ తరవాత తొలి ఉత్సవం
- దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం
- దోపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి

అయోధ్య,అక్టోబర్ 30 (నమస్తే ఉదయం): రామప్రతిష్ఠ తరవాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది. దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామమందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు. రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను మిగతా.. 2లో

## ప్రజలకు కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు



హైదరాబాద్,అక్టోబర్30(నమస్తే ఉదయం): రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ ప్రజలకు ఉద్బోధించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలని, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరిసంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## ప్రాణాంతక మయోనైజ్‌పై నిషేధం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్ 30 (నమస్తే ఉదయం): ప్రాణాలను హరిస్తున్న మయోనైజ్‌పై నిషేధం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా.. 2లో




## కులగణన పరిశోధన కేంద్రంగా తెలంగాణ



- దేశానికి మోడల్‌గా నాంది పలకబోతున్నాం
- సర్వేలో ఏ సమాచారం, ప్రశ్నలు ఉండాలో తెలుసుకునేందుకే కాంగ్రెస్ కీలక నేతల సమావేశం
- గాంధీభవన్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,అక్టోబర్ 30 (నమస్తే ఉదయం): కుల గణనకు తెలంగాణ పరిశోధన కేంద్రంగా ... ఒక మోడల్ గా నిలిచి దేశానికి సందేశం ఇవ్వబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం గాంధీభవన్లో జరిగిన కాంగ్రెస్ కీలక నేతల సమావేశం, అంతకుముందు మీడియా మిత్రులతో ఆయన ప్రసంగించారు. గాంధీ భవన్ లో నేడు జరుగుతున్న దేశ సమావేశం చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

మనందరి ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటన చేసి అన్ని వర్గాల అభిప్రాయాలను తెలుసుకున్నారని వివరించారు. మోటార్ సైకిల్ మెకానిక్ నుంచి, దళితులు, గిరిజనులతో కలిసి వంట చేసుకుని వారితో తిరిగారని వివిధ అంశాలు వారి నుంచి తెలుసుకున్నారని తెలిపారు. అంతిమంగా ఆయన గుర్తించింది ఏంటంటే ఈ దేశ వనరులు, ఆస్తులు అందరికీ సమానంగా దక్కడం లేదని వివరించారు.

కుల గణన ద్వారా సమస్యలు తెలుసుకుని చికిత్స చేసినప్పుడే భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేసినట్లు అవుతుందని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాబోతున్న రాగానే దేశవ్యాప్తంగా తెలంగాణ ఒక మోడల్గా కుల గణన చేపడుతుందని ఎన్నికల ప్రచార సభల్లో ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించే విషయాన్ని గుర్తు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ సమావేశమై 4 ఫిబ్రవరి 24న కుల గణనకు క్యాబినెట్లో తీర్మానం చేశామని తెలిపారు. శాసనసభలో విస్తృత స్థాయిలో చర్చ పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనవిజయంగా ఆయన అభివర్ణించారు.

అసెంబ్లీ తీర్మానం ఆధారంగా 10- 10- 2024న సమగ్ర కుల గణనకు ప్రణాళిక శాఖ ద్వారా చేపట్టేందుకు మిగతా.. 2లో

## మీడియా అకాడమీ ఛైర్మన్‌తో సమాచార శాఖ కమిషనర్ భేటీ



హైదరాబాద్,అక్టోబర్30(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. బి.ఆర్.కె భవన్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా కొత్త కమిషనర్‌కు ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.

## రేవంత్ లాంటి వ్యక్తులకు భయపడేది లేదు

- అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ మిత్తితో సహా చెల్లిస్తా
- కాంగ్రెస్ హామీలపై ప్రశ్నించిన వ్యక్తి మహబూబ్ నగర్ లో సీఐ కొట్టిన ఘటనపై సీరియస్
- బాధితుడికి ఫోన్ చేసి అండగా ఉంటామని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 30(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు కోసం వాట్సాప్‌లో ప్రశ్నించినందుకు భాస్కర్ ముదిరాజ్ అనే వ్యక్తిని మహబూబ్ నగర్ సీఐ అప్పయ్య బెల్ట్‌తో కొట్టిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధితుడు భాస్కర్‌కు ఫోన్ చేసిన జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నించే వ్యక్తులను కొట్టే హక్కు పోలీసులకు ఎక్కడిదని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి లాంటి హౌలా వ్యక్తుల బెదిరింపులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. దాడికి పాల్పడిన సీఐపై న్యాయ పరంగా పోరాటం చేయటంతో మిగతా.. 2లో

## ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌లకు ‘ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్’ అవసరమే!

- తెలంగాణ సర్కారుకు హైకోర్టు ఆదేశం
- తీర్పుపై ఆర్. కృష్ణయ్య హర్షం



హైదరాబాద్, అక్టోబర్30(నమస్తే ఉదయం):స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌ల శాతం నిర్ణయించ డానికి ‘ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్’ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ ఎస్.నంద తెలంగాణ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వేసిన రిట్ పిటీషన్‌ను విచారించి హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించ డానికి వీలుగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్ కె.కృష్ణమూర్తి కేసులో, త్రిసభ్య ధర్మాసనం వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో వెలువరించిన ఆదేశాలను పాటించి, రాష్ట్రంలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం ఉదయం హైకోర్టు 11వ కోర్టులో జరిగిన వాదనల అనంతరం జస్టిస్ ఎస్.నంద మిగతా.. 2లో

## కేసీఆర్ పేరును చెరపటం ఎవరి తరం కాదు

- తెలంగాణ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్
- ఎక్స్‌లో ఎంఎల్‌ఏ సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 30 (నమస్తే ఉదయం): రోజుమీరు కూర్చుంటున్న సెక్రటేరియట్‌లో కేసీఆర్ ఉంటారు. మొన్న మీరు ఉద్యోగ సంఘాల మీటింగ్ పెట్టిన కమాండ్ కంట్రోల్ ప్రతి అడుగులో ఆ మహనీయులు కనిపిస్తారు. మీరు నిత్యం తిరిగే విదేశాలను తలపించే రోడ్లల్లో,ఫ్లై ఓవర్‌లలో తెలంగాణ ప్రదాత కనిపిస్తారు. ప్రజలు నిత్యం తాగే మిషన్ భగీరథ నీళ్లలో వారే కనిపిస్తారు. గ్రామాల్లో,పట్టణాల్లో కేసీఆర్ నల్లాలు, నీళ్లు అని అందరూ పిలు చుకుంటారు. కాళేశ్వరం జల సవ్వడిలో, కాకతీయ చెరువు మత్తిడిలో, 24 గంటలు విరజిమ్మిన విద్యుత్ వెలుగుల్లో,గురుకుల బడుల్లో,యాదాద్రి గుడిలో,జిల్లాకో వైద్య కళాశాల విప్లవంలో కేసీఆర్ ఉంటారు.

జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ గారి విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి లాంటి తెలంగాణ ఔన్నత్యాన్ని చాటే వాటితో పాటు, రైతు బంధు, రైతు బీమా కాదు.. చెప్పుకుంటూ పోతే సంక్షేమానికే చిరునామాగా మారిన కేసీఆర్ పేరును చెరపటం ఎవరి తరం కాదు. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్. తెలంగాణ అంటేనే కేసీఆర్.



సదర్‌కు రావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మజ్జిగ నరేష్ యాదవ్, చిత్రంలో పెండ్యాల సాయి మల్లిక్



మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బుద్వేల్ కు చెందిన యాదవ సోదరులు



బీ ఆర్ ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మజ్జిగ నరేష్ యాదవ్, యాదవ సోదరులు



బుద్వేల్ యాదవ సంఘం నాయకుడు మజ్జిగ నరేష్ యాదవ్ (లడ్డు పైల్వాన్)

## నవంబర్ 1వ తేదీ రాత్రి 9 గంటలకు
# బుద్వేల్‌లో సదర్ సమ్మేళనం

**- మజ్జిగ నరేష్ యాదవ్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** నవంబర్ 1వ తేదీ శుక్రవారం రాత్రి 9 గంటలకు బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనాన్ని నిర్వహించనున్న ట్లు రాజేంద్రనగర్ సర్కిల్ యాదవ సంఘం ఉపాధ్యక్షులు, బుద్వేల్ కు చెందిన మజ్జిగ నరేష్ యాదవ్ ( లడ్డు పహిల్వాన్) ఓ ప్రకటనలో తెలిపారు. బుద్వేల్, రాజేంద్రనగర్, బన్సీలాల్ నగర్, ఇంద్రానగర్, గ్రీన్ సిటీ, ఎన్ పి పి టి ఐ , పీడీపీ , కిస్మత్ పూర్ బస్తీల నుంచి యాదవ సోదరులు తమ దున్నలను తీసుకొని సదర్ సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. ఈ సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి , బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర, జిల్లాల నాయకులు, రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి , పొదవు అర్చన జయప్రకాష్, ఎం . సంగీత గౌరీ శంకర్ లు పాల్గొంటారన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ వూషూ ఎంపికైన కొత్తకోట ఐటిఐ విద్యార్థి

**గాడ్స్ ఆన్ వారియర్స్ విద్యార్థి ఎంపిక**

**కొత్తకోట, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):**
మహబూబ్ నగర్ పట్టణంలోని మినీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 17 అండర్ 19 వూషూ పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు నవంబర్ 2 తేదీన మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారు ఈ పోటీలలో మన వనపర్తి జిల్లా నుండి కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే ఎకాడమీకి చెందిన విద్యార్థి పాల్గొని ప్రథమ స్థానం సాధించారు అనిల్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు ఈ విద్యార్థి



రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు జిల్లా ఉష్ను సంఘం తెలిపింది ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థిను ఉమ్మడి జిల్లా సెక్రెటరీ శారద, కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాల చైర్మన్ వి గంగాధర్, అధ్యాపకులు ఇంచార్జ్ జయప్రకాష్ , సతీష్, రమేష్ లు విద్యార్థిని అభినందించారు పథకం సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కరాటే మాస్టర్ జి హరీష్ యాదవ్, జాఫర్ సాదిక్, ఇంతియాజ్, అంజి పాల్గొన్నారు.

## ఫలించిన రాచాల యుగంధర్ గౌడ్ పోరాటం

**వనపర్తి ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్**

**అవినీతి, శాడిస్ట్ అధికారి సస్పెండ్ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):**
వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్‌ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు.



వివరాల్లోకి వెళితే ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్ , ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని, సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడంతో ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతనిని బుదవారం సస్పెండ్ చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల కృతజ్ఞతలు తెలిపారు.

# ఎక్స్ రే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

వారసులం. రేవంత్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీనే రేవంత్ రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులే. పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం.పార్టీ విధానాన్ని అమలు చేయడమే మన ప్రభుత్వ విధానం. అందుకే కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీతో సంబంధం ఉన్న నిరంజన్ ని బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించుకున్నాం.పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా, ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ క్యాడర్, లీడర్స్ పై ఉంది. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది అబ్జర్వర్స్ ను నియమించాలని సూచిస్తున్నా. బాధ్యతగా పని చేయండి. మీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించదు. దేశానికి తెలంగాణ ఒక మోడల్ గా మారాలి. ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. తెలంగాణ మోడల్ దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసేలా ఉంటుంది.

నవంబర్ 31లోగా కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలి. తెలంగాణ నుంచే నరేంద్రమోదీపై యుద్ధం ప్రకటించాలి. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిది. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానం. భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన మోడల్ ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్ ను కేంద్రానికి పంపుతాం.

ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియా మక పత్రాలు అందించాం. రాజకీయ మనుగడ కోసం కొంతమంది అడ్డంకులు సృష్టించినా 10నెలల్లో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. గ్రూప్1 విషయంలోనూ ప్రతిపక్షాలు రకరకాల అపోహలు సృష్టించి అడ్డుకోవా లని చూశాయి.

జీవో ఇచ్చినపుడు, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు ఇచ్చినపుడు కోర్టుకు పోలేదు. కానీ మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జీవో 29పై కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారు. సుప్రీంకోర్టు కూడా వారి పిటిషన్ ను కొట్టేసింది. కొంతమంది అగ్రవర్ణాల కోసమే గ్రూప్ 1 నిర్వహిస్తున్నారని, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఒక వాదన తీసుకొచ్చారు. సెలెక్ట్ అయిన 31,383 మందిలో 10శాతం లోపు మాత్రమే అగ్రవర్ణాలు ఉన్నారు. 57.11 శాతం బీసీలు,15.38 శాతం ఎస్సీలు, 8.87 శాతం ఎస్టీలు, 8.84 ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారు.

స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారు. పార్టీకి నష్టం చేకూర్చేలా ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ సహించదు. రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలు చేస్తాడు తప్ప, వ్యక్తిగత ఎజెండాతో పనిచేయడు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతీ ఒక్కరు తిప్పికొట్టాలి.

# అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు.

ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి.

సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించదని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమైనందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. ఈరోజు మన కాశీ వెలిగిపోతోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోందని గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో కలిసి టూరిజం యాప్‌ను, అయోధ్య మేయర్ రాసిన ఒక పుస్తకాన్ని యోగి ఆదిత్యనాథ్ విడుదల చేశారు.



మెహదీపట్నం విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన దీపావళి లక్ష్మీదేవి పూజల్లో పాల్గొన్న డి ఈ ప్రవీణ్

## మెహిదీపట్నం విద్యుత్ కార్యాలయంలో
# దీపావళి లక్ష్మీదేవి పూజలు

**మెహిదీపట్నం, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** మెహిదీపట్నంలోని విద్యుత్ కార్యాలయంలో దీపావళి పండుగను పురస్కరించుకొని లక్ష్మీదేవి పూజలు ఘనంగా



నిర్వహించారు. బుధవారం మెహిదీపట్నం విద్యుత్ డి ఈ కార్యాలయం, రేతిబౌలి విద్యుత్ ఈ ఆర్ ఓ కార్యాలయంలో



రేతిబౌలి ఈఆర్‌ఓలో జరిగిన లక్ష్మీదేవి పూజల్లో ఏఏఓ ఉదయ్

జరిగిన దీపావళి లక్ష్మీదేవి పూజల్లో డిఇ ప్రవీణ్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ ఉదయ్ లు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఏ డి ఈ, ఏఈ, జే ఏ ఓ రవికుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో రూ.6.65 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**రాజేంద్రనగర్, అక్టోబరు 30 (నమస్తే ఉదయం):** పేదింటి ఆడపడుచులకు మేన మామగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వారి వివాహాలకు లక్ష 116 ల చొప్పున కేటాయించడం సంతోషకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ మండలంలోని 665 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ. 6.65.77, 140లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక్క రాజేంద్రనగర్ మండలంలోనే ఆరున్నర కోట్లను పంపిణీ చేస్తే రాష్ట్రమంతటా ఎన్ని కోట్లు పంపిణీ చేస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరమే అవుతుందని, ఇంకా నాలుగు సంవత్సరాలు ఉందని ఒక్కొక్క పని జరుగుతూ వస్తుందన్నారు. మూసీ సుందరీకరణ ను కొందరు వ్యతిరేకిస్తున్నారని , మూసీ అభివృద్ధి కావాలి కదా అని గుర్తు చేశారు. ఎవరి ఇండ్లు పోవని, ఒకవేళ ఇండ్లు పోతే వారికి



ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ బి .రాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి, ఎం యాదమ్మ యాదవ్, పడమటి శ్రీధర్ రెడ్డి , సయ్యద్ ముజమిల్ అహ్మద్, షేక్ ఫహీం , మహమూద్ పాషా, షేక్ మతిన్, ఎం .ప్రభాకర్ రెడ్డి, జాఫర్, షౌకత్ , తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పరిశోధన కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

జీవో జారీ చేసినట్లు వివరించారు. ఈ సర్వేలో ఏ సమాచారం సేకరించాలి, ఏ ప్రశ్నలు ఉండాలనేది తెలుసుకోవడం కోసమే కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్టీ శ్రేణులు ఇచ్చే సమాచారం, ప్రశ్నలు తప్పకుండా సర్వేలో పొందుపరుస్తాం అన్నారు.

ఈ సర్వేపై సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్లు.. ఆయా శాఖల ఉన్నదా అధికారులను భాగస్వాములను చేస్తున్నట్టు తెలిపారు. సమాజంలోని వాటాదారుల అందరి ఆలోచనలు పొందుపరిచి సర్వే స్పష్టంగా జరిగేలా ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సోషియో, ఎడ్యుకేషన్, ఎ కామనామి, పొలిటికల్ అన్ని అంశాల పై సమాచారాన్ని సర్వేలో సేకరిస్తామన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రియాంబుల్ ను తూచా తప్పకుండా పాటిస్తూ.. సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా సమాజంలోని రోగాలకు చికిత్స చేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ సైనికులుగా ఆయన ఆలోచనలను పకడ్బందీగా అమలు చేసి చూపించాల్సిన బాధ్యత పార్టీ నేతలు, శ్రేను అందరి పైన ఉందని తెలిపారు. జిల్లాస్థాయిలో కాంగ్రెస్ కమిటీలు విస్తృతంగా అభిప్రాయాలను సేకరిస్తాయని, రాష్ట్రస్థాయిలో మేధావులు, సామాజికవేత్తలు, ప్రగతిశీల వాదులతో ఈనెల 5న హైదరాబాదులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు. సమాజంలో ఉన్న వనరులు అందరికీ సమా నంగా అందుతున్నాయా లేదా అనేది సర్వే ఆధా రంగా.. స్పష్టమవుతుంది.

ఆ సమాచారం ఆధారంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఈ సమాజం ఆరోగ్యంగా, ఉన్నతంగా ఎదగడానికి కుల గణన సర్వే ఉపయోగ పడుతుందని తెలిపారు.

## ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌లకు 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్' అవసరమే!

(మొదటి పేజీ తరువాయి)

ఏకసభ్య ధర్మాసనంపై తీర్పు వెలువరించింది. ఇందుకు సంబంధించి జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ముందు సీనియర్ అడ్వకేట్, మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్ పిటీషనర్ పక్షాన వాదనలను వినిపించారు. అనంతరం జస్టిస్ ఎస్.నంద, ఏకసభ్య ధర్మాసనం పిటీషనర్ ఆర్.కృష్ణయ్య ప్రజాప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను సమర్థించింది.

కేసు వివరాలివి... ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బీసీ కమిషన్‌కు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించేందుకు ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించింది. బీసీ కమిషన్‌నే "డెడికేటెడ్ కమిషన్"గా గుర్తింపునిచ్చింది. కాగా, తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్‌నే 'డెడికేటెడ్ కమిషన్'గా గుర్తించడాన్ని కృష్ణయ్య తప్పుపట్టారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్‌లలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా హైకోర్టులో సవాలుచేస్తూ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని వేశారు. ఈ వ్యాజ్యాన్ని పరిశీలించి, వాదనలు విన్న ఏకసభ్య ధర్మాసనం రాష్ట్రప్రభుత్వం దిగువ పేర్కొన్న తీర్పులలోని సూచనల మేరకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇదిలావుండగా, హైకోర్టు తీర్పుపై కృష్ణయ్య హర్షం ప్రకటిస్తూ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పు గౌరవించి ప్రత్యేక 'డెడికేటెడ్ కమిషన్' ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.

## రేవంత్ లాంటి వ్యక్తులకు భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

పాటు బీసీ కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు కూడా వెళ్తామన్నారు. అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని...పార్టీ మొత్తం భాస్కర్‌కు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయాల్సింది పోయి అడిగిన వారిని ఇలా పోలీసులతో కొట్టించటం దుర్మార్గమైన చర్య అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించవద్దని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు మద్దతుగా నిలుస్తున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ మిత్తితో సహా చెల్లిస్తామన్నారు. బాధితుడు భాస్కర్ తో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో నూ కేటీఆర్ మాట్లాడారు. భాస్కర్ విషయంలో ఎంత దూరమైన కలసికట్టుగా పోరాటం చేద్దామని ఆయనకు సూచించారు.

## ప్రాణాంతక మయోనైజ్‌పై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే మయోనైజ్ ప్రాణాంతం కంగా మారడంతో దీనిపై నిషేధం విధించాలని నిర్ణయించింది. కల్తీ ఆహారం తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. మయోనైజ్‌ను ఎక్కువగా.. మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటారు. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినా హోటళ్లు తీరు మార్చుకోవట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది. బంజారాహిల్స్‌లోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం సంత జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన మాంసాహార మోమోస్, వాటితోపాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం, ఆమె పిల్లలు రుమ్షా, రఫియా తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. పిల్లలిద్దరినీ ఆసుపత్రిలో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది.

ఆదివారం రేష్మబేగం (31) పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలిస్తుండగా మధ్యలోనే మరణించింది. అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకం మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల ఆసుపత్రిపాలయ్యారు. వారం కిందట ఐదుగురు వాంతులు, విరేచనాలతో స్థానిక ఆసుపత్రిలో చేరడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి 10న కూడా ఇలాంటి ఘటనే జరిగింది. అదే హోటల్‌లో షవర్మ తిన్న 20 మందికిపైగా యువకులు 3, 4 రోజులయ్యాక ఆసుపత్రుల్లో చేరాల్సి వచ్చింది. కొంతమందికి రక్త పరీక్షలు చేయగా.. హానికర సాల్మనెల్లా బాక్టీరియా ఉన్నట్లు వైద్యులు తేల్చారు. ఆ హోటల్‌లోని షవర్మ బాగోలేదని బల్దియాకు ఫిర్యాదులు అందాయి.




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అబ్దుల్ వకీల్. చిత్రంలో గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్‌లు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో సోషియో ఎకనామికల్ సర్వే నిర్వహిస్తాం

**ప్రతి ఇంటికి వెళ్లి ఆర్థిక సామాజిక రాజకీయ విద్యా వివరాలు సేకరిస్తాం**

**ప్రజలందరూ సహకరించాలి : జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 30 (నమస్తే ఉదయం):** నవంబర్ 1వ తేదీ నుంచి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్ లలో నివాసం ఉంటున్న ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్య పర మైనటువంటి అంశాలను సేకరించడం జరుగుతుందని గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె .రవి కుమార్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు ఈ సోషియో ఎకనామిక్ సర్వే చేపడుతున్నామన్నారు. బుధవారం పీ డీ పీ చౌర స్తాలోని ఐబి ఫంక్షన్ హాల్ లో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి వివరాలు సేకరించాలి అనే విషయంపై ప్రత్యేక శిక్షకులుగా వచ్చిన అబ్దుల్ వకీల్ వివరించారు. ప్రజలకు మెరుగైన పథకాలు తీసుకురావడానికి ఈ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.

## శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

**రాజేంద్రనగర్, అక్టోబరు 30 (నమస్తే ఉదయం):** తప్పుడు పత్రాలతో శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో సర్వేనెంబర్ 23 లో 500 గజాల ప్రభుత్వ భూమిని స్థానిక నాయకుడు సాంబ ఆంజనేయులు కబ్జా చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు ఎం ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశాడు. సాంబ ఆంజనేయులు 2016లో అదే ప్రాంతంలో గల 350 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి జీవో నెంబర్ 59 ప్రకారం క్రమబద్ధీకరించుకున్నాడన్నారు అలా క్రమబద్ధీకరించుకున్న స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మాణం చేశాడన్నారు. ఆ స్థలం పక్కన ఖాళీగా ఉన్న మరో 500 గజాల స్థలాన్ని ఆక్రమించి పాత పేపర్లను చూయించి కబ్జా చేసి ప్రహరీ నిర్మించాడన్నారు . ఈ విషయమై రాజేంద్రనగర్ తహసిల్దార్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి శివరాంపల్లిలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుందని ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఏం ప్రభాకర్ రెడ్డి

## ఆర్పీలకు నెలకు 26,000 వేతనం ఇవ్వాలి

**కొత్తకోట, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** జీవో నెంబర్ 60 ప్రకారంగా ఆర్పిలందరికీ నెలకు 26,000 కనీస వేతనము అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు.బుధవారం కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పి సుకేశిని కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్పీలు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారని పని మాత్రం అధికంగా ఉన్న వేతనాలు మాత్రం చాలా తక్కువ ఇస్తున్నారని ఆయన అన్నారు. రోజువారీగా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగు తున్నాయని ఏమి కొనేటట్టు లేదు, ఏమి తినేటట్టు లేదు, అన్న చందంగా ఉందని ఆయన



పేర్కొన్నారు.పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం యూనిఫామ్ లు కూడా ఇవ్వకపోవడం మరి దారుణమని ఆయన చెప్పారు. ప్రభుత్వము ఆర్పి లను గుర్తించి కనీ వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆర్పీల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ ఒకటవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందని ఆర్ పీలందరూ ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి లావణ్య, జగదీశ్వర్ రెడ్డి ,జలజ,యాస్మిన్ ఖాతాన్,పద్మ, స్వప్న,లక్ష్మీ,సౌజన్య, సోనీ, సుజాత,అంజుమ్,తదితరులు పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో ఘనంగా దీపావళి లక్ష్మీదేవి పూజలు

**పూజల్లో పాల్గొన్న ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఎస్ ఏ ఓ లోకేశ్వరయ్య**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లోగల విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. బుధవారం శివరాంపల్లిలోని గగన్ పహాడ్ విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి



శివరాంపల్లిలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో జరిగిన దీపావళి లక్ష్మీదేవి పూజల్లో పాల్గొన్న ఎస్ ఇ శ్రీ రామ్ మోహన్

నాగమణి ఆధ్వర్యంలో జరిగిన లక్ష్మీదేవి పూజల్లో విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ ఇ డి శ్రీరామ్మోహన్, ఎస్ఏఓ లోకేశ్వరయ్య, అకౌంట్స్ ఆఫీసర్లు కొండారెడ్డి, శేఖర్, అసిస్టెంట్ డివిజనల్ ఆఫీసర్లు ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు దుర్గాప్రసాద్, రవీందర్, శ్రీనివాస్, సురేష్ రెడ్డి, మల్లేష్ రాజ్, అమర్ సింగ్, షేక్ భాషా, ప్రవీణ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు హరిణి, వేణుగోపాల్, ఉద్యోగులు మల్లేష్, కిరణ్‌లు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్య క్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఐదు నుంచి పదిమంది అభ్యుదయ రైతులకు విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాల సరఫరా

**రాజేంద్రనగర్, అక్టోబరు 30(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశం బుధవారం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఈ సమావేశం జరిగింది. అనేక కీలకంశాలను పాలకమండలిలో చర్చించి పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నూతనంగా విత్తన విభాగం ఏర్పాటు చేసి దానికి ఒక సంచాలకుడి స్థాయి అధికారిని నియమించి రాష్ట్రంలో ఒక విత్తన నెట్ వర్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసు కున్నారు. తద్వారా తెలంగాణలోని ప్రతి రెవిన్యూ గ్రామంలో కనీసం ఐదు నుంచి పది మంది అభ్యుదయ రైతులకు వ్యవసాయ విశ్వవిద్యా లయం రూపొందించిన నాణ్యమైన విత్తనాలను ప్రతి ఏటా సరఫరా చేయాలని పాలకమండలి నిర్ణయించింది. అందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ( ఆర్ కే వి వై) పథకం నుంచి ప్రత్యేక నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించింది. గత 13 ఏళ్ల నుండి ఇంచార్జి పాలనతో నడుస్తున్న స్థానాల్లో పూర్తిస్థాయి అధికారులను నియమించాలన్న అంశానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. వ్యవసాయ విద్యకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఇటీవల భారీగా పెంచిన ప్రత్యేక కోట సీట్లకు.. భారీగా తగ్గించిన ఫీజులకు పాలకమండలి ఆమోదం తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగా ధిపతులపదవికాలంను మూడేళ్లుగా నిర్ణయిస్తూ... ప్రతీ మూడేళ్లకోసారి రొటేషన్ పద్ధతిన, సీనియార్టీ ఆధారంగా విభాగధిపతులను నియమించాలని పాలకమండలి నిర్ణయించింది. ప్రస్తుతం ఒకసారి విభాగాధిపతిగా నియామకం అయితే అతను లేదా ఆమె పదవి విరమణ పొందే వరకు ఆ పదవిలో కొనసాగే వారు. దీనివల్ల ఇతర సీనియర్లకు అవకాశం కలగకుండా పోతుందని పాలకమండలి భావించి దేశంలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలలో మాదిరిగా ఈ రొటేషన్ పద్ధతిలో విభాగ అధిపతులను నియమించాలని నిర్ణయించింది. వివిధ కళాశాలలో అనుబంధ పీఠాధిపతుల (అసోసియేట్ డీన్) నియామకం, అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాల అనుబంధ పరిశోధనా సంచాలకుల (అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్) సీనియార్టీ ప్రాతిపదికన నియామకం చేపట్టాలని, వారి పదవీ కాలాన్ని రెండేళ్లుగా నిర్ణయిస్తూ.. అలాగే మరో రెండేళ్ల వరకు పొడిగించే వెసులుబాటును కల్పిస్తూ అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే విధంగా పాలకమండలి ఈ మేరకు నిర్ణయిం చింది. ఇటీవల యు.జి. సి ఇచ్చిన మార్గదర్శకా లకు అనుగుణంగా జాతీయ, అంతర్జాతీయ అనుభవం కలిగిన ప్రముఖ వ్యవసాయ శాస్త్ర నిపుణులను ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌గా ఏడాది కాలపరిమితితో మూడేళ్ల వరకు నియమించుకోవ డానికి వెసులుబాటు కల్పిస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. దీనివల్ల జాతీయ, అంత ర్జాతీయ సంస్థలలో పేరెన్నిక కలిగిన నిపుణుల యొక్క నైపుణ్యతను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధనలలో ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నది. గత 7, 8 సంవత్సరాలుగా విశ్వ విద్యాలయ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మెడి కల్ బిల్లుల చెల్లింపులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు నాలుగు దపాలుగా విడుదల చేయాలని పాలకమండలి నిర్ణయిం చింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉద్యోగులు, పెన్షనర్లకు గత ఐదేళ్ల క్రితం నుంచి నిలిపివేసిన యూనివర్సిటీ ఆరోగ్య కేంద్ర సేవలను పునరుద్ధరిస్తూ ఉపకులపతి అల్దాస్ జానయ్య ఇటీవల తీసుకున్న నిర్ణయానికి పాలకమండలి ఆమోదముద్ర వేసింది. వ్యవసాయ విశ్వవిద్యా లయం స్థాపించి 60 సంవత్సరలు పూర్తయిన సందర్భంగా ఈ డిసెంబర్ లో విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించాలని పాలకమండలి నిర్ణయించింది.




వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి తదితరులు

## ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబరు 30 (నమస్తే ఉదయం):** మైలార్ దేవుపల్లి చౌరస్తాలో బుధవారం ఏఐటియుసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రారంభించారు . బుధ, గురువారాలలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలోని ఏఐటియుసి జెండాను వనంపల్లి జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందన్నారు. ఆనాడు భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు, బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు పిఎఫ్, గ్రాడ్యుటి చట్టాలను తీసుకువచ్చిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గత పాలనలో కార్మికులు పోరాడి సాగించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్ , ఉపాధ్యక్షులు, ఎస్.రాజు, శ్రీను , మహేందర్ , మురళి , సంతోష , శంకరమ్మ , శ్యామలమ్మ , లక్ష్మి , మంగమ్మా ,ఉషారాణి, నాయకులు పాల్గొనడం జరిగింది.




మైలార్‌దేవ్‌పల్లిలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న వనంపల్లి జైపాల్ రెడ్డి.

## మాదక ద్రవ్యాలను దరిచేరనీయకండి

**- మండలం విద్యాధికారి సురేష్**

**మల్దకల్, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఏర్పడిన ప్రహరీ క్లబ్బులను సమావేశపరిచి అదేవిధంగా విద్యార్థిని, విద్యా ర్థులను హాజరు పరిచి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ... ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి తమ భవిష్యత్‌ను బుగ్గిపాలు చేసుకోకూడదని తెలిపారు. కాలేజీల నుంచి పాఠశాలలకు సైతం ఈ జాడ్యం పాకింది. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా విద్యార్థులను కాపాడేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల వాడకంపై ప్రత్యేక నిఘా పెట్టి, విద్యార్థులను వాటికి దూరం చేయాలని సూచించింది. ఇందుకు ‘ప్రహరీ క్లబ్’లు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇందులో తరగతికి ఇద్దరు చొప్పున చురుకైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంఘం నుంచి ఒకరు, స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఒకరిని ఎన్నుకొన్నామని తెలిపారు. వీరంతా విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా శ్రద్ధ కనబరుస్తారని ,ఈకమిటీ లక్ష్యాలు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా నిఘా పెట్టలాన్నారు. పాఠశాలల్లో విద్య, శిశు సంరక్షణ సంస్థల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అమ్మకాలను అరికట్టా లన్నారు. మాదకద్రవ్యాలకు సరఫరా అలవాటు పడిన విద్యార్థులు ఉంటే వారిని గుర్తించి అప్రమత్తం చేసి వాటి దుష్ప్రభావాలను వివరించి మాన్పించాల న్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పిల్లల్ని ఉపయోగిస్తే తగిన చర్యలు, జాగ్రత్తలు తీసుకుని కట్టడి చేయలన్నారు.పాఠశాల ఆవరణలో, చుట్టుపక్కల మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకం, అనుమానిత కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ ఊబిలో చిక్కుకోకుండా చక్కని ప్రణాళికలను రూపొందించి అమలు చేయలన్నారు.

పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధాలు, పదార్థాలు, ఇతర రకాల వస్తువులు వారి దరి చేరకుండా నిరోధించడం. మొదలగు అంశాల గురించి చర్చించారు. మాదక ద్రవ్యాల నిర్మూ లనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్, ఎంపీడీవో ఆంజనే యులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుజాతమ్మ ,కానిస్టేబుల్ గోపాల్ నాయక్, సూర్య ప్రకాశ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, గీత,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**

**కొత్తకోట, అక్టోబర్ 30(నమస్తే ఉదయం):** మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుం దని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తకోట మండలం అమడబాకుల, రామకృష్ణాపురం, మిరాశీ పల్లి గ్రామాల్లో, చెరువులో చేప పిల్లలు సి డి సి చైర్మన్ గొల్ల బాబు, స్థానిక నాయకులతో కలిసి వదిలారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తకోట పట్టణ అధ్యక్ష్యులు పోతుల పల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, ఫిషర్ మ్యాన్ సంద వెంకటేష్ అధికారులు పాల్గొన్నారు.

అనంతరం ఇటీవల నూతనంగా నియమితులైన సిడిసి ఛైర్మన్ గొల్ల బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లే పాగు ప్రశాంత్ రామకృష్ణాపురం గ్రామ అధ్య క్షులు నాగరాజు, సి డి సి మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు, వెంకటేశ్వర్ రెడ్డి, లోకా రెడ్డి ,భారతయ్య, కురుమన్న ,అహ్మద్, ఉప్పరి నరసింహ, కురుమన్న, భారతయ్య, సంధ్య పాగా వెంకటేష్, గఫూర్, మాలిక్, చంద్రమౌళి మొగులన్న, బండారి నరసింహ, మహమూద్ తదితరులకి సన్మానం చేశారు.



రామకృష్ణాపురం చెరువులో చేపలు వదులుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్



మిరాశిపల్లి చెరువులో చేపలు వదులుతున్న నాయకులు

## మహిళా అధ్యాపకులకు బేబీ కేర్ సెలవులను ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషకరం : మహిళా శాస్త్రవేత్తలు

**రాజేంద్రనగర్, అక్టోబరు 30 (నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులు, శాస్త్రవేత్తలు బుధవారం వర్సిటీ వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు డాక్టర్ సుచరిత, డాక్టర్ భానురేఖ, డాక్టర్ సల్లా సౌజన్యలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వంలో పని చేస్తున్న మహిళ అధ్యాపకులకు, ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న మహిళా అధ్యాపకులు, శాస్త్రవేత్తలకు చైల్డ్ కేర్ సెలవులు ఇస్తున్నా రని, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యంలో మాత్రం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇదే విషయాన్ని ఈనెల 26న చైల్డ్ కేల్ సెలవులను ఇవ్వాలని వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫసర్ ఆల్దాస్ జానయ్య ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. స్పందించిన ఆయన ఐదు రోజులలోనే సమస్య పరిష్కారాన్ని చూపి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులు, శాస్త్రవేత్తలకు చైల్డ్‌కేర్ సెలవులు ఇస్తూ మెమో 2460/సీసీ /క్లెయిమ్స్ / 2024, తేదీ 28-10-2024తో ఆర్డర్ ఇవ్వడం సంతోషకరమని వర్సిటీ మహిళా అధ్యాపకులు, శాస్త్రవేత్తలు అన్నారు.



వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్న మహిళా అధ్యాపకులు, శాస్త్రవేత్తలు

## నాయకా మా నాయకా అంటూ
# 'కంగువ'కు పొగడ్తలు

సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. 'కంగువ' సినిమా నుంచి 'నాయకా..' లిరికల్ సాంగ్ విడుదల చేశారు. 'నాయకా..' లిరికల్ సాంగ్ కు దేవిశ్రీ ప్రసాద్ పవర్ ఫుల్ ట్యూన్ కంపోజ్ చేయగా..రాకేందు మౌళి లిరిక్స్ అందించారు. అరవింద్ శ్రీనివాస్, దీపక్ బ్లూ, శెంబగరాజ్, నారాయణ్ రవిశంకర్, గోవింద్ ప్రసాద్, శివి శ్రీనివాసన్, ప్రసన్న అభిశేష, సాయిశరణ్, విక్రమ్ పిట్టి, అభిజిత్ రావ్, అపర్ణ హరికుమార్, సుస్మిత నరసింహన్, పవిత్ర చారి, లవిత లోబో, దీప్తి సురేష్, లత కృష్ణ, పద్మజ శ్రీనివాసన్ పాడారు. 'నాయకా మా నాయకా నాయకా మా నాయకా..ధీర ధీర కదన విహార ధీర రారా అగ్ని కుమారా...' అంటూ తమ నాయకుడి గొప్పదనాన్ని పొగుడుతూ తెగ ప్రజలు పాడుకునే పాటగా ఈ సాంగ్‌ను డిజైన్ చేశారు.



# కిరణ్.. ఇన్స్పైరింగ్ జర్నీకి నేను పెద్ద అభిమానిని

### - "క" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో నాగచైతన్య

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. హీరో నాగ చైతన్య ముఖ్య అతిథిగా ఈ రోజు "క" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో నాగ చైతన్య మాట్లాడుతూ - నేను ఇంట్రోవర్ట్ పర్సన్ ను. కొత్త వాళ్లతో పెద్దగా కలవను. అయితే రీసెంట్ గా కిరణ్ చెన్నైలో కలిశాడు. అతనితో మాట్లాడిన కొద్దిసేపటికే చాలా దగ్గరి ఫ్రెండ్ లా అనిపించాడు. తనకు నా వల్ల అయిన సపోర్ట్ చేయాలనిపించింది. కిరణ్ అబ్బవరం జర్నీకి నేను నెంబర్ వన్ ఫ్యాన్ ను. ఎందుకంటే నేను ఇండస్ట్రీలో ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ తో మంచి ప్రొటెక్షన్ తో వచ్చాను. తనకు ఎవరి సపోర్ట్ లేదు. స్వతహాగా ఎదిగాడు. కిరణ్ సక్సెస్ స్టోరీ నాకు ఇన్స్పిరేషన్ గా నిలుస్తుంది. ఇండస్ట్రీకి వచ్చే ఎంతోమందికి కిరణ్ స్ఫూర్తిగా నిలుస్తారు. ఇలాంటి హీరోస్ సక్సెస్ కావాలి. నేను "క" సినిమా ట్రైలర్ చూశాను. బాగా



నచ్చింది. కిరణ్ ఫోన్ చేసి ప్రి రిలీజ్ కు గెస్ట్ గా రావాలని పిలిచినప్పుడు హ్యాపీగా ఫీలయ్యా. "క" సినిమా టీమ్ ను కలిసినప్పుడు వారు సినిమా కోసం ఎంత హానెస్ట్ గా కష్టపడ్డారో తెలిసింది. "క" సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుంది. "క" సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చే 'లక్కీ భాస్కర్' : నిర్మాత సూర్యదేవర నాగవంశీ

తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేరు సంపాదించుకుంది. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రానికి నిర్మాతలు. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.తాజాగా మీడియాతో ముచ్చటించిన నిర్మాత సూర్యదేవర నాగవంశీ, ఈ చిత్ర విశేషాలను పంచుకున్నారు.

విడుదలకు ముందే లక్కీ భాస్కర్ పై ఈస్థాయి అంచనాలు ఏర్పడటం సంతోషంగా ఉంది. కొన్ని సినిమాలు మంచి సినిమా చేశామనే సంతృప్తిని కలిగిస్తాయి. అలాంటి సంతృప్తిని 'లక్కీ భాస్కర్' కలిగించింది. ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నాము. అందుకే ప్రీమియర్ షోలు వేయాలని నిర్ణయించాము. ప్రీమియర్లకు మంచి స్పందన వస్తుండటంతో, షోల సంఖ్య కూడా పెంచాము. జయాపజయాలతో సంబంధం లేకుండా కొందరితో మంచి అనుబంధం ఏర్పడుతుంది. ఆ అనుబంధంతో సినీ ప్రయాణం కొనసాగుతుంది. దర్శకుడిగా వెంకీ అట్లూరిని మేము నమ్మాము. అందుకే ఆయనతో వరుస సినిమాలు చేస్తున్నాము.

మనిషి డబ్బు సంపాదించాలనుకున్నప్పుడు ఎంత దూరమైనా వెళ్తాడు అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. బ్యాంకింగ్ నేపథ్యంలో థ్రిల్లర్ జానర్ లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. తర్వాత ఏం జరుగుతుందోననే ఆసక్తిని రేకెత్తిస్తూ నడుస్తుంది. ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లినట్టు ఉంటుంది. సినిమా ప్రారంభమైన పది



పదిహేను నిమిషాలకు ప్రేక్షకులు భాస్కర్ పాత్రతో కలిసి ప్రయాణిస్తారు. భాస్కర్ అనే వ్యక్తి యొక్క జీవితం చుట్టూనే ప్రధానంగా ఉంటుంది ఈ చిత్రం.




# 'మెన్స్ ఎక్స్‌పీ'పై శ్రుతి

శ్రుతి హాసన్ మల్టీ టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవడంలో శ్రుతి ముందుంటారు. తాజాగా ఆమె MensXP మ్యాగజైన్ అక్టోబర్ 2024 సంచిక కోసం ఏఐ టెక్నాలజీని వాడి ఫోటో షూట్ చేశారు. ఈ ఏఐ టెక్నాలజీ వాడి చేసిన ఫోటో షూట్ చూస్తుంటే.. వీక్షకులను భవిష్యత్ ప్రపంచంలోకి తీసుకువెళుతున్నట్టుగా ఉంది. ఇక్కడ శృతి హాసన్ టైమ్-ట్రావెలింగ్ కథానాయికగా కనిపిస్తున్నారు. ఈ డిజిటల్ అద్భుతం భౌతిక, డిజిటల్ రంగాలను మిళితం చేస్తున్నట్టుగా ఉంది. ఈ డిజిటల్ విధానం చూస్తుంటే.. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, కొత్త టెక్నాలజీని స్వీకరించడానికి శ్రుతి హాసన్ ఎంతగా ఇష్టపడుతుంటారో అర్థం అవుతోంది. శ్రుతి హాసన్‌ను ఈ మ్యాగజైన్ "ప్రకృతి శక్తి"గా సముచితంగా వర్ణించింది. శ్రుతి హాసన్ తన సినీ కెరీర్ మీద ఫోకస్‌గా ఉన్నారు. ఆమె ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్‌తో కలిసి "కూలీ" చిత్రంతో ఆడియెన్స్‌ను ఆకట్టుకోనున్నారు. శ్రుతి హాసన్ తన క్రాఫ్ట్ పట్ల అచంచలమైన అంకితభావంతో ఉంటారు.

# 2 సాంగ్స్, 6 రోజుల టాకీ షూటింగ్ పెండింగ్‌లో 'రాబిన్‌హుడ్'


హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 2 పాటలు, 6 రోజుల టాకీ షూట్ మాత్రమే పెండింగ్ వుంది. నితిన్, శ్రీలీల, డైరెక్టర్ వెంకీ కుడుముల వున్న వర్కింగ్ స్టిల్స్ ని రిలీజ్ చేశారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఎంటర్ టైనింగ్ అడ్వెంచర్ 'రాబిన్‌హుడ్' క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న థియేటర్స్ లో విడుదల కానుంది. నవంబర్ మొదటి వారంలో టీజర్ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ తో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు.



## 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'
# "నీతో ఇలా"

నిఖిల్ సిద్ధార్థ్ "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" అంటూ ఆడియెన్స్‌ను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. వైవిధ్యభరితమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సుధీర్‌వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. స్వామి రారా, కేశవ తర్వాత.. నిఖిల్, సుధీర్ వర్మల కలయికలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ లక్ష్యంగా "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" రాబోతోంది.

రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ఫస్ట్ సింగిల్‌తో టీం అందరినీ ఆకట్టుకుంది. ఫస్ట్ సింగిల్ 'హే తార'కు మంచి స్పందన రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ కూడా ఊపందుకున్నాయి. ఇక ఇప్పుడు ఈ మూవీ సెకండ్ సింగిల్ 'నీతో ఇలా' అంటూ సాగే పాటని రిలీజ్ చేశారు. ఈ మెలోడియస్ ట్రాక్‌లో నిఖిల్, దివ్యాంశ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. టాప్ సింగర్ కార్తీక్ అందించిన బాణీ.. రాకేందు మౌళి సాహిత్యం.. కార్తీక్, నిత్యశ్రీ గాత్రం ఈ మెలోడీ గీతాన్ని మరింత ప్రత్యేకంగా, అద్భుతమైనదిగా చేసింది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించారు. యోగేష్ సుధాకర, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోంది.




**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733